# ఒకటీ రెండూ మూడూ

## 1

మద్రాసు కలకత్తా మెయిలు కరవేగంతో పోతూంది. కాని, ఏం లాభం? ఆ రోజంతా ఏవో అవాంతరాలు వస్తూనే ఉన్నాయి. దారిలో ఏదో ఒక లెవెల్ క్రాసింగువద్ద ఒక లారీని ఢీకొన్నంతపనయింది. మరోకచోట ఒక పెద్ద దున్నపోతు రైలుకింద పడిపోయింది. రాజమండ్రీ దాటాక కాబోలు ఒక పెట్టెలో ఇద్దరు వాదోపవాదాలు పెంచుకొని, చివరికి కొట్టుకోవడం ప్రారంభించడంతో మధ్యవర్తులు తగాదా తీర్చలేక గొలుసులాగి రైలు ఆపారు.

ఆ యీ కారణాలవల్ల రైలు ఆగినప్పుడల్లా, రామచంద్రరావుకి "ఇక ఈ రైలిలా ఆగిపోకూడదా, ఏమో ఎన్నటికీ మరి బయలుదేరకపోతే ఎంత బాగుంటుంది" అనిపించేది. కాని కొంచెంసేపటిలోనే, కర్ణకఠోరమయిన గార్డువిజిలూ, ఇంజను కూతా, గుఫ్ గుఫ్‌మని పరుగెత్తే ధ్వనీ వినిపించేది. అన్ని కారణాలవల్ల కలిగిన ఆలస్యమూ కలిసి గంటన్నరకంటె ఎక్కువ కాలేదు వాల్తేరుకూడా విడిచిపెట్టేసింది. ఇంక మహా అయితే మరొక్క గంటలో విజయనగరం చేరకొంటుంది. అక్కడినుండి తమ ఇంటికి జట్కాలో ప్రయాణం పావుగంటకంటె ఎక్కువ పట్టదు. అంతతో సరి అమ్మ, అత్తయ్య, అక్కచెల్లెళ్లు అందరూ తననొక వింతజంతువుగా చూసి, హితబోధ అనే కార్యక్రమాన్ని వేర్వేరు పంథాలలో ఆరంభిస్తారు. మరింక తనకి తప్పుకొనే అవకాశంలేదు. అక్కడ రాజమండ్రీ స్టేషనులోనే, నాన్న కాఫీకు కొనేందుక్రిందకి వెళ్లినప్పుడే తను చల్లగా జారుకోవలసింది. అప్పుడు నాన్న తాను నిద్రపోతున్నాననుకొని, బండి దిగి వెళ్లేరు. ఉహూఁ తనకి సాహసం చాకచక్యం రెండూ శూన్యమే. ఇప్పుడు మరేంచేద్దామన్నా అవకాశం లేదు, లేదు, లేదు.

ఒక్కొక్క క్షణం గడుస్తున్న కొద్దీ తాము ఇంటికి మరీ మరీ దగ్గరపడుతున్నారు. తనకు క్రమక్రమంగా నిస్పృహా, నిరాశ ఎక్కువవుతున్న కొద్దీ నాన్నకు సంతోషమూ, విజయగర్వమూ ఎక్కువవుతున్నాయి. ఖారాకిల్లీమీద ఖారాకిల్లీ నములుతున్నారు. చుట్టమీద చుట్ట కాలుస్తున్నారు. మామూలుగా ఎవరితోనైనా మాట్లాడ్డానికి చిదరించుకొనే మనిషి తోటిప్రయాణీకులతో రాజకీయాలు చర్చిస్తున్నారు. అందులోనూ ఎదుటివాళ్లు ఏది మంచిదంటే అవునంటే అని ఏకీభవించవలసినంత హుషారుగా ఉంది ఆయన పరిస్థితి.

ఉండదూ మరి, ఆయన నిర్వహించుకొని వచ్చిన పని సామాన్యమయినదా? ఎవతెనో వర్ణాంతరురాలిని లేవదీసుకొనిపోయిన బుద్ధిహీనుడయిన పుత్రుణ్ణి మద్రాసువంటి మహానగరంలో మూడురోజుల్లో గాలించి పట్టుకొని, మారు మాటాడనీయకుండా తనతో ఇంటికి తీసుకొనిరాగలగడానికి ఎంత ప్రజ్ఞ ఉండాలి! ఇక, ఆప్తబంధుమిత్రులతో ఆజన్మాంతం ఎన్నెన్నో విధాలుగా తన సామర్థ్యాన్ని, చాకచక్యాన్ని, కొడుకు తెలివితక్కువతోనూ, అసమర్థతతోనూ మిళాయించి ప్రకటించుకోవచ్చును.

**పంతుల శ్రీరామశాస్త్రి**

నిజమే తాను బుద్ధిహీనుడే—కాకపోతే వెళ్ళిన ప్రతి స్థలంలోనూ తననుగూర్చిన ఆరా తియ్యడానికి తగిన ఆధారం ఒకటి విడిచిపెడుతూనే వచ్చాడు. అడిగిన ప్రతివారితోనూ యథార్థంగా తన పేరు చెప్తూ వచ్చాడు. అంతేకాదు, వెళ్ళిన క్షణంనుండి ఉద్యోగప్రయత్నం ఒకటి తగలబెట్టాడు. అదే తాను సులభంగా దొరికిపోవడానికి కారణభూతమయింది. ఉమ అంటూనే ఉంది, "ఎందుకిప్పటినుండి తొందరపడతారు? ఒక్క నెల్లాళ్లపాటు హాయిగా గడుపుదాము ఇంకా మరేమైనా స్థలాలుకూడా తిరుగుదాము. మనదగ్గర ఉన్న డబ్బుతో జాగ్రత్తగా వాడుకొంటే, ఒక ఏడాది గడిచిపోతుంది—తరవాత ఎలానూ ఉద్యోగం చెయ్యడం తప్పదు. ముందు కొన్నాళ్లపాటు సరదాగా ఉండకూడదా?"

ఆమె మాటలు వినిఉంటే ఈ అవస్థ పట్టి ఉండకపోయేది.

కాని, విని ఉండడమెలాగ? తాను కేవలం ఆమె డబ్బుమీద ఆధారపడడం ఇష్టంలేని ప్రయోజకుడని ఆమె అనుకోవాలని ఉద్యోగాన్వేషణకి బయలుదేరేడు. అదే చివరికిలా కొంప ముంచింది.

సింహాచలం దాటింది. పెందుర్తిదగ్గర పడినట్టుంది. ఇకనింతే, మరేట్టి అవాంతరాలు లేకుండానే, మెయిలీరోజున విజయనగరం చేరుకుంటుంది. వార్తాపత్రికలు చూస్తూ ఉంటే, ప్రతిరోజూ ఎక్కడో ఒకచోట రైళ్లు ఢీకొన్నట్టో, పట్టాలు తప్పిపోయినట్టో ఏవో వార్తలు కనిపిస్తూనే ఉంటాయి. కాని మహాప్రమాదాలు మాత్రం సరిగా కావాలన్న సమయానికే వస్తాయా?

చీకటి పడుతూంది. మధ్యలో ఆలస్యం లేకపోతే ఈపాటికి తాను ఇంటికి చేరుకొని ఉండును. చేరుకొని ఉండడం కాదు, తీసుకొనిపోబడి వుండును. తాను ఇంతటి అసమర్థుడు—పరాయివూళ్ళో ఒంటరిగా కనుపించినప్పుడు సైతం. "నీ లక్ష్యం నాకేమిటి, నాయిష్టం వచ్చినట్లు చేస్తాను" అని తండ్రిని ఎదిరించలేకపోయాడు. ఇకను ఇంటికి వెళ్లినతరవాత తన ఇష్టానిష్టాలతో ప్రసక్తి ఏముంటుంది? అమ్మా నాన్నా ఏది చెయ్యమంటే అది చేస్తాడు. ఏది తప్పంటే అది మానేస్తాడు. ఇటువంటి గంగిరెద్దు బ్రతుకు బ్రతకవలసిన తాను, ఉండవలసినట్టు ఉండక ఇంకొక వ్యక్తిజీవితాన్నికూడా పాడుచేశాడు.

నిన్న ఈపాటి వేళకు తాను బసకు చేరుకొని ఉండవలసిన మాట. ఉద్యోగంకూడా దొరికినంతపనయింది.

సంతోషంగా కాఫీహోటల్లో ఫలహారం చేసి, ఉమకని జిలేబీ, మైసూరుపాక్, పకోడీ పొట్లం కట్టించి బయలుదేరాడు. వక్కపొడి నోట్లో వేసుకుని, సిగరెట్టు రెండు పీల్పులు పీల్చి, బస్సుస్టేండువంక నాలుగడుగులు వేసేడో లేదో—చిన్నయ్యసూరిగారు, బడియా చేతధరించి రెండవ యమునివలె కాలముకొపు ప్రత్యక్షమైనాడన్నట్టు మెళ్ళో జరీఅంచుల వాణి, బుగ్గను ఖారాకిల్లీ, చంకను దినపత్రిక, వంక చేతికర్ర—వీటితో నాన్న ప్రత్యక్షం. ఆ సమయంలో నిజమైన యముడు కనిపించి

స్కిన్‌డెక్స్
గజ్జి, దురదలు, పుండ్లు మొ॥
చర్మవ్యాధులకు దివ్యౌషధము
శ్రీవత్స కెమికల్స్ & డ్రగ్స్
లిమిటెడ్. మద్రాసు-30.

# ★ ఒకటీ రెండూ మూడు ★

వస్తానా అన్నా అంతకంటె యెక్కువ సంతోషించి ఉండేది తనమనస్సు - కాదు, తక్కువ బాధపడి ఉండేది. యముడు వస్తే అతనివెంట వెళ్ళిపోవడంలో ఉమకు బుద్ధిపూర్వకంగా పెద్ద అన్యాయం చెయ్యడం ఏమీ లేదు. ప్రస్తుతం తన ప్రవర్తనలో స్వార్థం, మోసం, క్రౌర్యం, కౌటిల్యం అన్నీ అంతర్లీనమయి ఉన్నాయి. తన ఈ ప్రవర్తనను ఇతరు లెవ్వరయినా క్షమించినా, తానుమాత్రం ఆజన్మాంతం క్షమించుకోలేడు.

తా నెందుకంత అసమర్థుడుగా ప్రవర్తించాడు? నాన్న కనిపించి, "నాతో రా" అనేసరికి ఎందుకలా మేకపిల్ల అయిపోయేడు? మేకపిల్లఅయినా వధ్యశాలకు తీసుకొనిపోబడేటప్పుడు ఫలితంలేకపోయినా తన అసమ్మతిని ప్రదర్శించకపోదే—తాను వధ్యశాలకంటె నికృష్టమయిన చిత్రవధశాలవంటి ఇంటికి గొంపోబడడానికి లేశమాత్రమయినా తన అసమ్మతిని ప్రదర్శించలేకపోయాడే. ఇంతకంటె పతనం ఇంకేముంటుంది?

తాను రానని ఎదురుతిరిగిఉంటే? ఏమయిఉండేది? అక్కడ నడిరోడ్డుమీద దండించిఉండేవారా? పదిమందీ చుట్టూచేరి ఉండేవారు. అయితేనేం, కొందరు తనను సమర్థించేవాళ్లు మాత్రం ఉండకపోదురా? ఇతరులు సమర్థించడంలో ఏముంది, తనకు తాను సమర్థించుకొనేశక్తి శూన్యమయినప్పుడు.

ఒక్క కఠినమయినమాటయినా అనకుండా తన చిత్తంవచ్చినట్లు నడిపించి తీసుకొని వచ్చారు నాన్నగారు. ఇప్పుడిలా ఎందుకూ పనికిరాని ఆలోచనలు చేస్తూ కూర్చున్నట్టుగానే, నిన్న సాయంత్రం అంతా కూడా తిలా తోకా లేని, ఆలోచనలతో మెదడు చించుకొన్నాడుగాని, పనికివచ్చేపని లవలేశమయినా చెయ్యలేకపోయాడు.

టిక్కట్లు తెచ్చేపని తనకే అప్పజెప్పారు నాన్నగారు. అప్పుడు ముందు అనుకొన్నట్టుగా, ఒక్కటే టిక్కట్టు కొని, "నాన్నా! నేను రాలేను, మీరు వెళ్ళండి" అనిఉండవలసింది. ఏమయినాసరే ప్రస్తుతానికి ఈ ప్రయాణం తప్పిపోయిఉండును. ఉమను మరొకమారు చూసివస్తాననడానికి కూడా నోరు వచ్చిందికాదు. అలా అనకపోయినందువల్ల ఆయన తననేమీ ఎక్కువగా మంచివాడనుకోవడం లేదే.

కొత్తవలసకూడా దాటిపోయింది. చీకటి బాగా కమ్ముకొంటూంది. ఈసరికి పాపం. ఉమ ఏంచేస్తూ ఉంటుందో? ఆమె ఎంత గాభరాపడిందో నిన్న రాత్రంతా రాకపోయినందుకు. ఇక మరి ఆమెగురించి తల్చుకొందికికూడా తనకి అర్హత లేదు. ఇందులో నాన్నగారి ప్రమేయం ఏమీ లేదు. ఆమెను జరిగిన ఈ అన్యాయానికి పూర్తి బాధ్యత తనదే, తనదే, తనదే—రైలు క్రమం తప్పకుండా ఝుక్ ఝుక్ ఝుక్ అంటున్నట్లుగానే 'తనదే బాధ్యత, బాధ్యత తనదే, తనదే తనదే బాధ్యత' అని లోపలినుండి ఎవరో అంటున్నట్టు వినిపించసాగింది. కళ్ళలో నీళ్ళు తిరిగాయి—పదిమందిమధ్యను కూర్చొనికన్నీరు కార్చడమేనాతనకర్తవ్యం! ఛీ! ఇంతకంటె గేటుదగ్గరకువెళ్ళి నిలబడటం నయం. కళ్ళల్లో ఏదో నలుసు పడినట్టుగా తుడుచుకొని, కొంచెం సర్దుకొన్నాక మళ్ళీ వచ్చి కూర్చోవచ్చును.

అలమండ స్టేషనూ దాటిపోయింది చిన్నప్పుడు మామయ్యగారి ఊరు వెళ్ళేటప్పుడు ఇలా ఒక్కొక్కస్టేషను దగ్గరపడుతున్నప్పుడు ఎంత ఆనందంగా ఉండేది! ఇప్పుడు ఒక్కొక్క టెలిగ్రాఫు స్తంభం దాటుతున్నకొద్దీ తనకీ ఊరుకీ నడుమ ఏర్పడిన దూరము మరింత ఎక్కువవుతున్నదన్నమాట! కాదు, కాదు, తనమధ్య రావలసిన ఎడమంతా నిన్న సాయంత్రం నాన్నగారి ఎదుటపడిన క్షణాన్నే వచ్చేసింది. ఇప్పుడిలా దూరం ఎక్కువవుతున్నకొద్దీ ఆమెకు మరీ దగ్గరపడుతున్నాడేమో భూమిగుండ్రనిదికదూ, ఒక దారిని దూరదూరంగా పారిపోవడం అంటే రెండవదారిని సమీపించడం అన్నమాటే కదూ! అవునంటే, అదుగో ఉమ నవ్వుతూ "నమస్కారాలండీ! ఆఫీసరుగారూ! మమ్మల్ని ఓ కంట కనిపెట్టాలి సుమండీ" అంటున్నాది...... అదుగో, చేయూచి పిలుస్తున్నాది. వస్తున్నాను, మరేమీ ఆలస్యం లేదు వస్తున్నాను వస్తున్నా నిది...

ఆవేళ మెయిలు మరొక అరగంట లేటయింది విజయనగరం చేరుకునేసరికి. గేటుదగ్గర నిలబడి చేతులు పట్టువిడిపోయి, క్రింద పడిపోయిన ఒక ఇరవైఏళ్ళ విద్యార్థికుడయిన యువకుడినిగూర్చే ఆరాత్రి ప్రయాణికులందరూ బాధపడ్డారు. చాలామంది తమ జీవితాల్లో నీనాటి ఘటనని మరచిపోలేమనుకున్నారు. తర్వాత ఎప్పుడైనా రైలుప్రమాదాల ప్రసక్తి వచ్చినప్పుడల్లా ఈ సంగతినిగూర్చి చెప్పకుండా ఉండలేకపోయేవారు.

## 2

"క్షమించండి. మరి నేను చేయగలిగిందేమీ లేదు."

"అదికాదమ్మాయి! నీకు జరిగిన అన్యాయానికి నేనే కాదు, మా వాడు కూడా బాధ్యుడే. కాదని నే ననటంలేదు; కాని జరిగిపోయినదానిగురించికంటె, జరగవలసినదానిగురించి ఆలోచించలేవూ?"

"నేను దేనిగురించి ఆలోచించినా ఒకటే. రైలుప్రమాదంలో కాలుపోగొట్టు






చర్మపుబాధలకన్నిటికి

"సైబాల్"

చర్మవ్యాధులన్నిటిని శీఘ్రంగా నివారణచేసి, వివిధక్రిమి నాశనిగా త్వరితంగా కుదుర్చుటలో "సైబాల్" ప్రసిద్ధికెక్కింది. కురుపులు, గజ్జి, ఎక్జిమా, స్కాబీస్, మొటిమలు, తామర, కాలిపగుళ్లు, వ్రణములు, మొదలైన వాటిని కుదుర్చడంలో అద్భుతంగా పనిచేస్తుంది.

బిడ్డల ఆరోగ్యమునకు ప్రసిద్ధి చెందినది.

"రమణీస్ బేబి గ్రైప్"




తయారీదార్లు

దీ సౌత్ ఇండియన్ మాన్యుఫాక్చరింగ్ కంపెని, మధుర.

డిస్ట్రిబ్యూటర్లు

సీతారామ జనరల్ స్టోర్సు ఏజెన్సీస్

విజయవాడ, సికింద్రాబాద్.

బరంపురం (గంజాం), బొంబాయి. బెంగుళూరుసిటీ.

కోకుండా మీ రాముం స్వయంగా తిరిగి వచ్చి అడిగివుండినా నా సమాధానం ఇంతే. నాలో ఒకప్పుడు అతనికి భార్యకావడానికి లేకపోయిన అర్హత ఇప్పుడెలా వస్తుంది? నమస్కారం! వెళ్ళండి!"

"వెళ్ళలేను — ఏ ముఖం పెట్టుకుని వాడి దగ్గరకు వెళ్ళగలను? ఒక కాలులేని యీ జీవితంకంటె, ఆనాడు చచ్చిపోయివుంటే నే ఇంత కంటె నయం."

"అవును మరి, చనిపోయినవాళ్ళకి ఎవళ్ళనో అమాయికులను వంచించి తెచ్చి పెళ్ళి చెయ్యనక్కరలేదు."

"వంచన, మోసం, హత్య — నీ యిష్టం ఏమను, అన్నీ భరిస్తాను. అన్నిటికీ నా బాధ్యతను అంగీకరిస్తాను. కాని చూడు, నేను వాడికి తండ్రిని, కేవలం స్వార్థబుద్ధితోనే వాడి సుఖాన్ని అభిలషిస్తున్నాను; అందుకుగాను నిన్ను శక్తికి మించిన త్యాగం చెయ్యమంటున్నాను."

"ఒకరిని త్యాగం చెయ్యమని చెప్పడం సులువే."

"నిజమే, నా వంటివాడికి అంతకంటె మరేమీ చేతకాదు. కాని, నాతో సంబంధం లేకుండా వాడిగురించి కొంచెం వేరేగా ఆలోచించలేవూ? వాడూ కొంచెం అసమర్థుడే అనుకో. అయినా నీ నుంచి వేరయిపోడం ఇష్టంలేక నిండుప్రాణాన్ని బలిపెట్టేడే. అయితే ప్రాణాపాయం కలగలేదు. అదీ దైవసంకల్పమే కావచ్చును. అటువంటివాడిని నువ్వు క్షమించి, ప్రేమించలేవా?"

"నా సమాధానం ఏదో నేనిదివరకే చెప్పాను — అనకూడని మాటే గాని, ఆయన మీకు దక్కి ఉండలేదనుకోండి. అప్పుడు ఇక్కడ నన్ను వక్కలూ ముక్కలూ పీక్కు తింటున్నా యన్నా సంతోషించి ఊరుకొనేవారే గాని, ఏమయినా సహాయం చేసి ఉండరుగా?"

"బాగా అడిగావు. నాలో స్వార్థం తప్ప మరొకటి లేదు. అందులో నీ గురించి నాకు మొదట్లో కలిగిన స్నేహం అంతా ఇంతా నా? అయితే దానితో నీకేం సంబంధం? నా పెద్దవాళ్ళతో ఏ సంపర్కమూ లేకుండా, నీ డబ్బు, నీ యిల్లు అంతా వేరే ఏర్పాటు చేస్తాను. వాడికి వేరే మరెక్కడా పెళ్ళి చెయ్యడానికి పిల్ల దొరక్క నేనిలా ప్రాధేయపడుతున్నా ననుకోకు — మా వాళ్ళలో ఇప్పటికీ మేము చేసుకొంటే చాలునని చూసేవాళ్ళు కావలసినంతమంది ఉన్నారు. అయితే వాడికి నీమీద ఉండే ప్రేమను నేను ఎన్నటికీ మరిచిపోలేని విధంగా గుర్తించి ఉన్నాను. నువ్వు నర్సువయి మానవసేవ చెయ్యాలని కదా అనుకొంటున్నావు — నిన్నొక దేవతగా ఎంచు



F.H.1-X30 TL ఇరాస్మిక్ కంపెనీ, లిమిటెడ్; లండన్‌వారి తరఫున భారతదేశంలో తయారుచేయబడినది



## ఛాయాచిత్రం

ఫొటో: వనలక్ష్మణకుమార్—మద్రాసు.

# ★ ఒకటీ రెండూ మూడు ★

...నే మనిషికి సేవ చెయ్యడంలో ఆనందం పొందలేవూ?"

"మీరు పెద్దవారు, చాలా బాగా మాటలు చెప్పగలరు. కాబట్టే అంత సులభంగా ఆయనని నాదగ్గరనుండి తీసుకొనిపోగలిగారు. కాని, ఇప్పుడు మీ మాటల నేర్పువల్లా, తెలివి తేటలవల్లా ప్రయోజనం లేదు. మనిషికి తా నేమో గొప్పపని చేస్తున్నానని పించి చెయ్యాలే గాని, ఒకరి బలవంతంవల్ల ఏం చెయ్యబడుతుంది? నేనిప్పుడు మీ మాటలకు లొంగిపోయినా, మనలో ఎవ్వరికీ తృప్తి సంతోషం ఉంటాయని నాకు నమ్మకం లేదు. అయితే మీరు నేను ఆయన్ని నిజంగా ప్రేమించి ఉంటే, ఆయనకోసం ఈ మాత్రం త్యాగం చెయ్యలేనా అన్నట్టు సూచించారు. మీవల్లా ఆయనవల్లా నేను వంచింపబడకుండా ఉంటే, ఒక కాలు కాదు, ఇంకా ఎటువంటి వైకల్యాలు సంభవించినా, ఆనందంగా భరించి, కూలి పని చేసయినా ఆయనని పోషించి సుఖపెట్టి ఉందును. ఇప్పుడు ప్రధానమైన అడ్డంకి అంగవైకల్యం కాదు, నా అనర్హత. మరి మీరు వెళ్లండి. కావాలంటే నేను పోయానని చెప్పండి. లేదా తన ప్రేమకు అర్హత నాలో లేదన్నట్టుగా మీ యిష్టం వచ్చినట్టు కల్పించి చెప్పండి. మీకు నేను అందుకు మాత్రం మాట యిస్తున్నాను—ఎన్నడూ ఇక ముందు నేనున్నానని ఆయనకి తెలియనియ్యను. మరి వెళ్లండి, మీకు మెయిలుకి లేటవుతున్నట్టుంది—"

### 3

రైలు పెట్టెల్లో తలుపుతీసి అడ్డంగా నిలబడడం సర్వసాధారణంగా జరిగే సంగతే. అయితే అసాధారణంగా ఎప్పుడో ఒకప్పుడు చేతులు పట్టు వదిలి, మనుష్యులు ముందుకి తూగి పడిపోవడం తటస్థిస్తుంది. అలాగే మేడ మెట్లు మామూలుగా ఎక్కి దిగడానికి ఉద్దేశించినవే గాని, కాలుజారి పడి దొర్లడానికి కాదే. కాక, మేటమీదనుండి పడిపోయి నంతలో ప్రాణాపాయం కలగాలా? ఏమో ఏమిటి చెప్పగలం, ఒక్కొక్కప్పుడు అలా తటస్థిస్తాయి—రైలులోంచి కావాలని కింద పడిన మనిషి అంగవైకల్యంతో బైటపడడం, మేటమీదనుంచి జారి దొరిపడిన మనిషి మరొక గంటలో నే ప్రాణం పోగొట్టుకోవడమున్నూ—

ఆ సందర్భాలు జరగక పోవాలిగాని, మొదలయితే వాటికొక అంతు ఉండదు—అంతవరకు ఏమాత్రం సందేహం లేకుండా నిశ్చయించుకొన్న వ్యక్తి తన ఉద్దేశం మార్చుకొని, చనిపోయిన మనిషి ఆత్మశాంతికని అతను చివరి ఘడియల్లో హాస్పిటల్లో కోరిన విధంగా అతని కుమారుణ్ణి పెళ్ళిచేసుకోవడం చూడవది—ఆ తరువాత వాళ్ళ జీవితాల్లో సంభవించిన సందర్భాసందర్భాలగురించి తెలుసుకునే ఓపిక మనకిలేదు. ★


RATNAM'S 'N' OIL

సేవించిన పూర్తి సంతోష సౌఖ్యము లనుభవించగలరు.

1 సీసా రూ. 11-4-0.

ఎడ్వాన్సుతో జాబు వ్రాయండి.

డాక్టర్. రత్నం సన్స్,

మలకపేట బిల్డింగ్స్, హైదరాబాదు-2.